

బీఈడీ, డీఈడీ విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## రాష్ట్రసాధన పరీక్షను విజయవంతంగా నిర్వహించాలి

◆ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి టౌన్, నవంబర్ 1: విద్యార్థుల సామ ర్థ్యాలను తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రాష్ట్ర సాధన పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని శాస్త్ర ఉపా ధ్యాయులకు కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రం లోని బాలికల ఉన్నత పాఠశాలలో బీఈడీ, డీఈడీ విద్యార్థులకు రాష్ట్ర సాధన పరీక్ష నిర్వహణపై ఆయన అవగా హన కల్పిం చారు. 3,6,9 తరగతులకు చెందిన ఎంపిక చేయబడిన 423 పాఠశాలలకు చెందిన 10,300 మంది విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష ద్వారా జిల్లాలో విద్యా ప్రమా ణాల నాణ్యత వెల్లడికా నున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా వనపర్తి జిల్లా విద్యాప్రమా ణాల స్థాయి వెల్లడవుతుందన్నారు. విద్యార్థులు ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్స్ నిబం ధనల మేరకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నోడల్ అధికారి గణేశ్‌కుమార్, హెచ్‌ఎంలు ఉమాదేవి, జయరాములు తదితరులు ఉన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



రక్తదానం చేస్తున్న యువకులు, అధికారులు

ఖిల్లాఘణపురం, నవంబర్ 1: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో మంగళవారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైం దని ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో పంచా యతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బం దితో పాటు యువకులు పాల్గొని రక్తదా నం చేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం 30యూనిట్ల రక్తసేకరణ చేసినట్లు ఆయన చెప్పారు. రక్తదానం ప్రాణదా నమని, ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది, రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు బిడ్డను గెలిపిద్దాం..



రేవల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నాచహాళిలో ప్రచారం చేస్తున్న సింగిరెడ్డి వాసంతి, బీఆర్‌ఎస్ నాయకులు

- మంత్రి సతీమణీ సింగిరెడ్డి వాసంతి
- నాచహళ్లిలో ఇంటింటి ప్రచారం

వనపర్తి, నవంబర్ 1 : నిజంగా రైతుల కష్టాలను ఎరిగిన రైతు బిడ్డ నిరం జన్‌రెడ్డిని మరో సారి గెలిపిం చుకుం దామని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసం తి పిలుపునిచ్చారు. మండలంలోని నాచహళ్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ మండల , గ్రామ నాయకులతో కలిసి సింగిరెడ్డి వాసంతి ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నలు ఆర్థికంగా ఎదగాలన్న ఆలోచన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తర్వాత ఎక్కువగా తపన పడే వ్యక్తి ఒక్క నిరంజన్‌రెడ్డే అని అన్నారు. రాష్ట్రం ఏర్పాటు మొదలు సీఎం కేసీఆర్ రైతులకు సాగునీరు, విద్యుత్ కష్టాలు లేకుండా చేశారని, అలాగే వనపర్తి నియో జకవర్గం లోని ప్రజలు వలసలు పోకుండా ఇక్కడి భూములకు సాగునీరు అందిం చాలన్న ఆలో చనతో పగలు, రాత్రి అనక సాగునీళ్లను పా రిం చార న్నారు. నియోజకవర్గంలో సాగునీ రు పారిం చడంతో బీడు భూముల్లో పచ్చని పందిళ్లు పర్చుకున్నాయన్నారు. రాష్ట్రం లోనే ఎక్కడా లేని విధంగా మెట్ట ప్రాంతాలకు సాగు నీళ్లు అందిం చేదుకు దాదాపు 70 మినీ లిఫ్ట్‌లు ఏర్పాటు చేయిం చాడన్నారు. రైతు బాగుం టే రాష్ట్రం బాగుపడుతుందన్న ఆలో చనతో ప్రభుత్వం రైతుబంధు పేరిట పంట పెట్టుబడి సాయాన్ని అందజేస్తుంద ని, వచ్చే ఏడాది నుంచి రైతుబంధును సాయాన్ని పెంచనున్నట్లు తెలిపారు. ఆపత్కాలంలో రైతుకుటుంబాలకు ఆసరా ఉండేందుకు రైతుబీమాను అందజేస్తున్నారని తెలిపారు. వీటన్నింటినీ గుర్తించి వచ్చే ఎన్నికల్లో మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కుమార్తె తేజశ్వని, బీఆర్‌ఎస్ శిక్షణ తరగతుల కన్వీనర్ పురుషోత్తంరెడ్డి, రాజనగరం సింగిల్‌విండో అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ ధర్మానాయక్, సర్పంచ్ భాగ్యలక్ష్మి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు నర్సింహ, బీఆర్‌ఎస్ నాయకులు రాము, మాధవ్‌రెడ్డి, శివన్న, వెంకటయ్య, నర్సిం హ, సతీశ్‌గౌడ్, శేఖర్, వెంకటేశ్, సురేశ్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

**గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లో..**

గోపా ల్‌పేట, నవంబర్ 1: గోపా ల్‌పేట, రేవల్లి, ఏదుల మండలా ల్లోని ఆయా గ్రామాల్లో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ సర్కార్‌ను మరో మారు అధికారం లోకి తీసుకొద్దామని, వనపర్తి నియోజక వర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్న వ్యవసా యశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరా రు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బోర్ల భీమయ్య, నాయకులు శివరాంరెడ్డి, ఎండీ ఖాజా, కుర్మయ్య, నాగులు, శివకృష్ణ, శివకాశీ, రాఘవేంధర్, ఎర్రస్వామి, సుధా కర్‌రెడ్డి ఉన్నారు.

**జోరుగా ఇంటింటి ప్రచారం**

పెద్దమందడి, నవంబర్ 1: మండల కేంద్రంతోపాటు మం డలం లోని వెల్టూరు తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయ కు లు బుధవారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. తెలం గాణ ప్రభుత్వం పదేండ్లలో చేసిన ప్రగతి, పథకాలు, ఎ న్నికల మ్యాని ఫెస్టోను నాయకులు, కార్యకర్తలు ప్రతిఇంటికీ తిరుగుతూ వివరిస్తున్నారు. ప్రతిపక్షాల నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మకండని కేసీఆర్ ప్రభుత్వం తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. వనపర్తి నియో జకవర్గం, పెద్దమందడి అభివృద్ధి ప్రదాత వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చుకొని మరింత అభివృద్ధిని సాధిం చుకుం దామన్నారు. మండలానికి సాగునీరు తీసుకొచ్చి బీడు భూములను సస్యశ్యామలం చేశారని, నాడు పల్లెలు గోస పడ్డాయని, నేడు పల్లెలు బాగుపడ్డాయని సీఎం కేసీఆర్ సహ కారంతో చేసిన అభివృద్ధిని వివరిస్తూ మంత్రిని గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో వెల్టూరు నాయకులు సురేశ్, సాంబయ్య దయ్య, మల్లికార్జున, సర్వేశ్వర్‌రెడ్డి, అన్నెల వెంకటయ్య, నక్కల భాస్కర్, శ్యాంసుందర్, నక్కల జములయ్య, ఆంజనేయులు, కుమ్మరి అంజి,బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



వెల్టూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

# ఓటర్లకు మౌలిక వసతులు

- నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలు
- ఇబ్బ ందులు తలెత్తకుండా చర్యలు

పెబ్బేరు, నవంబర్ 1: నవం బరు 30న ని ర్వహించే శాసనసభ ఎన్నికల పోలింగులో ఓటర్లు ఇబ్బందులు పడకుండా అధికారు లు మౌలిక వసతులు కల్పిం చనున్నారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే చర్యలు చేపట్టింది. భారత ఎన్నికల సం ఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓ టు వేసేందుకు వచ్చే వారికి కనీస వసతులు కల్పిం చేదుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో ముఖ్యంగా తాగునీరు, మరు గుదొడ్లు, దివ్యాం గులకు వీ ల్‌చైర్లు, ర్యాంపులు, పోలింగు సిబ్బందికి అవసరమయ్యే గదుల్లో విద్యుత్ సరఫరా, ఫర్నీచర్ సౌకర్యాల వంటివి సమకూర్చనున్నారు. వనపర్తి శాసనసభ నియో జకవర్గంలో మొత్తం 296 పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ ని ర్వహిం చేదుకు ఎంపిక చేసుకున్న భవనాలను ఇప్పటికే అధికారులు పలు పర్యాయా లు సందర్శించి వసతుల ఏర్పాటుకు చర్య లు చేపట్టారు. కొన్నిచోట్ల మరు గుదొడ్లు లేకపో వడంతో కొత్తగా వాటిని నిర్మించారు. ఎన్నికల కోసం ప్రభుత్వ ఆధీనం లోని విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీ కార్యాల యాలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితరమైనవి ఎం పిక చేశారు. చాలా వాటిల్లో కావాల్సిన వసతులు ఉండగా, లేని వాటిల్లో ఇప్పటికే చర్యలు చేపట్టి పూర్తి చేశారు.మొత్తం 296 పోలింగు కేంద్రాల్లో అక్టోబర్ 4న ప్రచురించిన ఓటరు జాబితాను అనుసరించి 2ల క్షల65వేల 622 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గిం చుకో నున్నారు. ఇం దులో లక్షా32 వేల644 మంది మహిళలు, లక్షా32వేల971 మంది పురుషులు కాగా, ఏడుగురు ఇతరులున్నారు.



పెబ్బేరు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం

జిల్లాలో మండలాల వారీగా పోలింగు కేంద్రాలు

| | |
|---|---|
| వనపర్తి | 104 |
| పెబ్బేరు | 44 |
| గోపాల్‌పేట | 33 |
| పెద్దమందడి | 33 |
| ఘనపురం | 42 |
| రేవల్లి | 16 |
| శ్రీరంగాపురం | 17 |
| మూసాపేట | 02 |
| అడ్డాకుల | 05 |

మొత్తం: 296

# బాలల హక్కులపై అవగాహన

వనపర్తి టౌన్, నవంబర్ 1: జిల్లా కేంద్రం లోని బాలుర ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ, బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బుధవారం బాలల చట్టాలపై అవగా హన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బాలల సంరక్షణ అధికారి రాంబాబు మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా రాణించి తల్లిదండ్రులు, పాఠశాలకు పేరుప్రఖ్యాతలు సంపాదిం చాల న్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులు, సిబ్బంది నరేందర్, స్వరూప తదితరులు ఉన్నారు.

**పెద్దమందడి మండలంలో..**

పెద్దమందడి, నవంబర్ 1: మండలం లోని వెల్టూరు కేజీబీవీలో విద్యార్థినులకు బుధవారం బాలల హక్కులపై అవగా హనకార్యక్రమం నిర్వహించినట్లు ఎస్‌వో సుభా న్ఖాన్ తెలిపారు. బేటీ బచావో బేటీ పడావో అంశంపై అవగాహక కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించినట్లు చెప్పారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 1098, 181, 100, 14567 నెంబర్లకు ఫోన్ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ ఎస్పీ శ్రీవాణి, ఉపా ధ్యాయులు శిరీష, మౌనిక, శైలజ తదితరులు ఉన్నారు.



బాలల హక్కులపై ప్రతిజ్ఞ చేయిస్తున్న విద్యార్థినులు